క్లుప్తంగా

వృద్ధులకు అన్నదానం



రెంటచింతల: వృద్ధులకు అన్నదానం ద్దులకు అన్నదానం పుణ్యఫలమని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. మహానేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి, తన కుమారుడు అభినయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు.కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, పార్టీ నేతలు కట్టమూరి నాగేశ్వరరావు, క్వారీ రామారావు, గుజ్జుల సైదారెడ్డి, దోర్నాల బంగారురెడ్డి, కట్టమూరి శ్రీనివాసరావు, గాదె లూర్థు మర్రెడ్డి పాల్గొన్నారు.

పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం ప్రారంభం



గురజాల: స్థానిక పశు వైద్యశాలలో వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని శనివారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రాజు అని నమ్మిన ఏకైక వ్యక్తి సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. అనంతరం రైతులకు పలు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ, వైస్ చైర్మన్లు షేక్ బడేజాని, మన్నెం కన్యాకుమారి, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పశు సంవర్ధకశాఖ డెప్యూటీ డైరెక్టర్ ఎస్‌సీహెచ్ నరసింహులు, అసిస్టెంట్ డైరెక్టర్ టి. నాగేమల్లేశ్వరరావు, నడికూడి ఏడీ బి. శ్రీనివాసరావు, ఎల్ఎస్ఏ జక్కా మల్లికార్జునరావు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా పశుగ్రాస వారోత్సవాలు

గురజాల: స్థానిక పశు వైద్యశాలలో శనివారం పశుగ్రాస వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ డెప్యూటీ డైరెక్టర్ నరసింహులు మాట్లాడుతూ పశువులకు అందించే గ్రాసం శుభ్రంగా ఉండాలని సూచించారు. మేతలో అన్ని పోషకాలు ఉండేట్లు చూసుకోవాలని చెప్పారు. అనంతరం రైతులకు నట్టల నివారణకు మందులు, టానిక్‌లు, పశుగ్రాస విత్తనాలు అందించారు. కార్యక్రమంలో గురజాల ఏడీ టి. నాగమల్లీశ్వరరావు, బి. శ్రీనివాసరావు, బంకా జయనాన్ కుమార్, జక్కా మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి సమష్టి కృషి



మాచర్ల: ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి సిబ్బంది సమష్టి కృషి చేయాలని కమిటీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ కె.రామకోటయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్, అభివృద్ధి కమిటీ నిర్వాహకులు బత్తుల ఏడుకొండలు తెలిపారు. పట్టణంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని శనివారం సూపరింటెండెంట్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు పూర్తిస్థాయిలో సేవలు, భోజన సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆసుపత్రిలో ప్రతి వార్డుకు, పేషెంట్లకు అర్థమయ్యేలా పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం పలు అంశాలపై చర్చించి తీర్మానం చేశారు. ఆస్పత్రి అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు ప్రభుత్వ విప్ పీఆర్కే కృషి ఎనలేనిదని కొనియాడారు. అనంతరం డాక్టర్ రామకోటయ్యను ప్రత్యేకంగా అభినందించి, వైద్యులు సత్కరించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన మొక్కలు అందించాలి

మాచర్ల రూరల్: నర్సరీ యజమానులంతా రైతులకు నాణ్యమైన, మేలైన మొక్కల్ని అందించాలని హార్టీకల్చరల్ అధికారి ఎస్. సురేష్ తెలిపారు. మండలంలోని రాయవరంలో శనివారం నర్సరీలను ఆయన పరిశీలించి, యజమానులకు సూచనలు చేశారు. విత్తనాలను కొనుగోలు చేసే ముందు ప్యాకెట్ మీద రకం, లాట్ నంబర్, కంపెనీ లేబుల్‌ను గమనించాలని చెప్పారు. లైసెన్సు ఉన్న విత్తనాలనే నారుగా వినియోగించి రైతులకు మొక్కల్ని అందించాలని సూచించారు. నర్సరీ లైసెన్సు రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.



కొండమోడు జంక్షన్‌లో విగ్రహాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, నేతలు



విజయపురి సౌత్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కొత్తపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న నేతలు



తాళ్లపల్లిలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి



దుర్గిలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ పీఆర్కే

రాజువయ్యా.. మహారాజువయ్యా...

- వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు
- విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించిన నేతలు
- పలుచోట్ల కేక్ కటింగ్‌లు, అన్నదానాలు



రింగు రోడ్డు సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పీఆర్కే, పీవీఆర్ తదితరులు



గుండ్లపాడులో కేక్ కట్ చేస్తున్న నేతలు



రెంటచింతలలో కేకును కట్ చేస్తున్న నేతలు



దాచేపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వేడుకలు



గాదెవారిపల్లెలో వేడుకలు



కారెంపూడిలో వేడుకలు



జూలకల్లులో కేక్ కట్ చేస్తున్న నేతలు

మాచర్ల: దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి పేద వర్గాలకు మేలు చేసి, మహా నాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోయారని, ఆయనకు ఘన నివాళులర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో శనివారం భారీఎత్తున ఆయనతో పాటు మూడు జిల్లాల యువజన కో– ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో వై.ఎస్. జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పీఆర్కే క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ గా వచ్చి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. సీఎం జగన్, పీఆర్కేలకు జేజేలు కొట్టారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు, శ్రీశైలం బోర్డు మెంబర్ మేరాజోత్ హనుమంతునాయక్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు శేరెడ్డి గోపిరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జాని, కృష్ణ బలిజ రాష్ట్ర డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, మున్సిపల్ మాజీ చైర్మన్లు బోయ రఘురామిరెడ్డి, బత్తుల ఏడుకొండలు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు గట్లా అరుణాదేవి, చవ్వా అనిత, రామాంజనేయరెడ్డి, జగన్‌మోహన్‌రావు, కలివెల జ్యోతి, మందా సంతోష్, మాచర్ల చిన ఏసోబు, పోలా శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాసరావు, కామనబోయిన మురళి, ఆయా మండల ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, రాష్ట్ర డైరెక్టరు పాల్గొన్నారు.

■ రింగురోడ్డులో వైఎస్సార్ విగ్రహానికి ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్, మున్సిపల్ చైర్మన్ తురక కిశోర్, చల్లా కాశయ్య, చల్లా శ్రీనుతో పాటు పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు.

■ 13వ వార్డులో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా నాయకులు శ్రీనివాసశర్మ, కౌన్సిలర్ చందూ గౌడ్, శంకర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

■ వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి రత్నరాజు ఆధ్వర్యంలో డీజే ఏర్పాటు చేసి వైఎస్సార్‌కు జోహార్లు అర్పించారు.

రైతులకు మేలు చేసేలా ప్రభుత్వం పలు పథకాలు

రాష్ట్రంలో రైతులకు మేలు చేసే విధంగా సీఎం జగన్ అనేక పథకాలు తీసుకొచ్చారని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మార్కెట్ యార్డులో అగ్రికల్చరల్ లేబొరేటరీ, 10వ వార్డు పశువైద్యశాలలో పశు సంవర్ధకశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక రైతుల గురించి ఆలోచించిన ఏకైక వ్యక్తి సీఎం జగన్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, రొట్టెల పంపిణీ

దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, వృద్ధాశ్రమంలో మూడు జిల్లాల యువజన విభాగ కో–ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వై.ఎస్.

పిడుగురాళ్ల: ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి దివంగత మహానేత, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణ శివారులోని కొండమోడు జంక్షన్ వద్ద వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, కాసు వెంగళరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ వంటి మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆయన చేపట్టిన ఆరోగ్యశ్రీలో మరికొన్ని రోగాల్ని చేర్చి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ, మండల కన్వీనర్లు చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి సత్యవతి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వీరభద్రునిరామిరెడ్డి, వైఎస్ ఎంపీపీ గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కుందుర్తి గురవాచారి, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు మందా సుధీర్, కౌన్సిలర్లు మాదాల కిరణ్, పసుపులేటి అనిల్, కుక్కమూడి సుందరరావు, ముక్కంటి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరుల పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో నిలిచిన నేత

విజయపురి సౌత్: అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల హృదయాల్లో మహానేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి నిలిచిపోయారని మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీను పేర్కొన్నారు. విజయపురిసౌత్‌లో శనివారం వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలదండలు వేసి, అనంతరం కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు తంగిరాల రామిరెడ్డి, లాకా వెంకటరమణ, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, బీర్నిడి రమేష్, ఎస్‌కే మస్తాన్, కారే మునలయ్య, వంకాయలపాటి రామదాసు, అప్పలరాజు, ఆనంద్, మల్లికార్జున, సైదులు, మల్లి శ్రీను, గుర్రం సాగర్‌బాబు, శ్రీకాంత్, రత్నం, రమణ, మురళి పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలను మరువలేం

మాచర్ల రూరల్: సాగు, తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న పల్నాటి ప్రాంతంలో అనుపు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అందించి మండలాన్ని సస్యశ్యామలం చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ సేవలు మరువలేమని వైస్ ఎంపీపీ పోతురెడ్డి సుజాత, సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి కొనియాడారు. మండలంలోని కొత్తపల్లిలో శనివారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఆరికట్ల పున్నారెడ్డి, గాలి బాలిరెడ్డి, దశబందపు కొండలు, హనిమిరెడ్డి, జయభారత్‌రెడ్డి పాల్గొన్నారు.

■ మండలంలోని తాళ్లపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి, సర్పంచ్ యంత్ర గాలయ్య, జూకూరి వెంకట్రామయ్య పాల్గొన్నారు.

రాజన్న ఆశయాలు జగనన్నతోనే సాధ్యం

దుర్గి: రాజన్న ఆశయాలు జగనన్నతోనే సాధ్యమని ప్రభుత్వ విప్ పీఆర్కే తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా దుర్గి మండల వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా వేడుకలు శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బైకు ర్యాలీలో పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్సాహపర్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, ఎంపీపీ ఏచూరి సాయి శంకర్, జెడ్పీటీసీ సభ్యుడు శెట్టిపల్లి యలమంద, వైస్ ఎంపీపీలు ఊరిబండి ఏగయ్య, చల్లా శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ కటకం రామారావు, యకటీల బుచ్చిబాబు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఉన్నం పెద్దబ్బాయ్, కటకం చిన వెంకటయ్య, తోటకూర నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పసుపులేటి వెంకటరామయ్య, కటకం గోపాల్, ఊరిబండి మన్నయ్య, తోటకూర వెంకటేశ్వర్లు, కపలవాయి శ్రీను, మాదాసు వెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య, సర్పంచులు రాయపాటి మాణిక్యం, గంగారపు వెంకటరెడ్డి, బీర్నిడి మాణిక్యం పాల్గొన్నారు.

■ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రైతు దినోత్సవ సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతాంగం కోసం అనేక సంస్కరణలు చేపట్టి రైతుల గుండెల్లో కొలువై ఉన్నారని తెలిపారు.

పేదల గుండెల్లో వైఎస్సార్‌కు చెదరని స్థానం

వెల్దుర్తి: మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎంపీపీ చింతా శివరామయ్య తెలిపారు. మండలంలోని గుండ్లపాడు బొడ్రాయి సెంటర్, వెల్దుర్తి బస్టాండ్ సెంటర్లలో వై.ఎస్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వైఎస్సార్ జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం రైతు దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, పల్లపాటి గురుబ్రహ్మం, జెడ్పీటీసీ సభ్యురాలు రూప్లీ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అలుగుమల్లి సంజీవరెడ్డి, రాయంకుల గోపాల్, సర్పంచులు పిన్నెల్లి వెంకటరెడ్డి, పులుసు నారాయణరెడ్డి, జూలకంటి నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కేశిరెడ్డి పిచ్చిరెడ్డి, వజ్రాల చిన వెంకటరెడ్డి, బాలునాయక్, కోట్ల పాపిరెడ్డి, కుర్రి పూర్ణచంద్రారెడ్డి, కేశిరెడ్డి నాగిరెడ్డి, వెంకటరెడ్డి, నందివెలుగు ప్రతాపరెడ్డి, పులుసు రామ్మోహనరెడ్డి, తోట నారాయణ, తోట ఆంజనేయులు, పార్లపల్లి గాలయ్య, తోట బ్రహ్మం, పంగులూరి లక్ష్మయ్య, తోట శ్రీనివాసరావు, సబ్బసాని కోటిరెడ్డి, కాయకోకుల రామాంజనేయులు, సపారపు లచ్చిరెడ్డి, బలిగొడుగుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహానేత అడుగుజాడలలో నడుద్దాం.

రెంటచింతల: మహానేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుద్దామని జెడ్పీ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి తెలిపారు. వైఎస్ఆర్ 74వ జయంతిని పురస్కరించుకుని మాచర్ల- గుంటూరు ప్రధాన రహదారి వద్ద నున్న వైఎస్సార్ కాంస్య విగ్రహానికి వారు పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పూజల పుష్పావతి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన సభ్యుడు మోర్తల ఉమ, డీసీఎంఎస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, పార్టీ నేతలు పి.సంపూర్ణమ్మ, ఏరువ విజయ్‌రెడ్డి, పశర్లపాడు బ్రహ్మారెడ్డి, కట్టమూరి నాగేశ్వరరావు, బద్దూరి బ్రహ్మారెడ్డి, కొక్కెండ్ల బ్రహ్మం, ఏలూరి సత్యం, మోదుగు శ్రీనివాసరెడ్డి, కొమ్మారెడ్డి మర్రెడ్డి, క్వారీ రామారావు, పులి ఓబుల్‌రెడ్డి, పల్లెర్ల శ్రీనివాసరెడ్డి, ఉమ్మా రామాంజనేయరెడ్డి, తుమ్మా ఇన్నారెడ్డి, బిక్కన్ వలి, జక్కిరెడ్డి లచ్చిరెడ్డి, బొంకూరి తిరుపతిరావు, గుండా కిశోర్, డేగల సంసోన్, బొల్లెద్దు ఇన్నయ్య పాల్గొన్నారు.

వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు

దాచేపల్లి : మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకల్ని శనివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించారు. ముత్యాలంపాడు, నారాయణపురం ఆర్ అండ్ బీ బంగ్లాలో జరిగిన వేడుకల్లో స్థానిక శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళ్లర్పించారు. వైఎస్సార్ చేపట్టిన సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధికి ఆయన తీసుకున్న చర్యలు గురించి నేతలు వివరించారు. కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్ సత్తార్, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభాని, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, మాజీ సర్పంచులు బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, యార్డు మాజీ చైర్మన్ గొట్టిముక్కల పెదహనిమిరెడ్డి, సొసైటీ చైర్మన్ బత్తుల లింగారెడ్డి, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, సర్పంచులు జంగా సురేష్, కూసం నాగిరెడ్డి, అంజిరెడ్డి, కొత్తపల్లి కాశయ్య, శ్రీనునాయక్, కొండనాయక్, నాయకులు కొప్పుల సాంబయ్య, మందపాటి కృష్ణారెడ్డి, కందురు తిరుపతిరెడ్డి, బండ్ల ఏసుపాదం, కొలా శ్రీనివాసరెడ్డి, పల్లపు హనుమంతరావు, బొల్లా శ్రీనివాసరావు, కొమ్ము బుజ్జి, షేక్ డాడీ, కొర్రపాటి ఎర్రయ్య, చెట్టిపాగు పాపయ్య పాల్గొన్నారు.

మహానేతకు నీరాజనాలు

కారెంపూడి: మండలంలోని గాదెవారిపల్లెలో వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణాల మాఫీతో పాటు పేదలకు ఆరోగ్యశ్రీ లాంటి మరువలేని అనేక పథకాలు వై.ఎస్. ప్రవేశపెట్టి ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి చినశ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బైరెడ్డి కోటిరెడ్డి, బైరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(కొండలు), కొత్తా కాశిరెడ్డి, గురజాల రామారావు, బారెడ్డి లక్ష్మారెడ్డి, మీనుగుల శ్రీను, షేక్ సైదా, ఆరిశెట్టి శివాంజి పాల్గొన్నారు. సాయంత్రం తుమ్మల చెరువు అనాథ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు.

= కారెంపూడిలో వైఎస్సార్ విగ్రహం వద్ద మహానేత వై.ఎస్. రాజశేఖరరెడ్డి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. మిఠాయిలు, పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, ఎంపీపీ మేకల శారద, జెడ్పీటీసీ సభ్యుడు షేక్ షఫీ, సర్పంచ్ రమావతు ప్రమీలాబాయి, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, బొమ్మిన అల్లయ్య, నాయకులు పాతూరి రామిరెడ్డి, చిలుకూరి చంద్రశేఖర రెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, చీతిరాల కోటేశ్వరరావు, సూరె అంకారావు, ఎంపీటీసీ సభ్యులు ఏసోబు, లింగయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు షేక్ ఖాసీం, కరాలపాటి సుబ్బారావు, గుండా శ్రీనివాసరావు, పలిశెట్టి కోటేశ్వరరావు, చల్లా ప్రసాదు, కొమెర పిచ్చెయ్య, పేటసన్నెగండ్ల ఎంపీటీసీ సభ్యుడు గాడిపర్తి పూర్ణయ్య, కిల్లా కాశి, బొమ్మిన వీరబ్రహ్మం, బత్తిన వెంకయ్య, పాలకీర్తి బాలకృష్ణ, బజాజ్ మీరా పాల్గొన్నారు.

■ పేటసన్నెగండ్ల శివారు బుడిగి జంగాల కాలనీలో వైఎస్సార్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ శారద ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

■ కాచవరంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి నివాళులర్పించారు.

గ్రామాల్లో ఘనంగా మహానేత జయంత్యుత్సవాలు

కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల, పెదకొదమగుండ్ల, చినగార్లపాడు, నరమాలపాడు, మిరియాల, లక్ష్మీపురం, ఇనుపరాజుపల్లె, బట్టువారిపల్లె, చినకొదమగుండ్ల, చింతపల్లి, పేటసన్నెగండ్ల గ్రామాల్లో దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంత్యుత్సవాల్ని వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. పలుచోట్ల కేకులు కట్ చేసి బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో...

పిడుగురాళ్ల: పట్టణ వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో లెనిన్‌నగర్‌లో వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకల్ని శనివారం నిర్వహించారు. పట్టణ వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కందులూరి శివయ్య, రాష్ట్ర నాయకులు కుందుర్తి గురవాచారి, మున్సిపల్ కౌన్సిలర్లు మాదాల కిరణ్‌కుమార్, షేక్ అబ్దుల్లా, ఉన్నం ఆంజనేయులు, షేక్ జాని, షేక్ సైదావలి, ఉప్పు వెంకటేశ్వర్లు, కత్తెరపు వాసుదేవరెడ్డి, నాయకులు ఆదినారాయణ, ఇర్లా గురుస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల రూరల్‌లో..

మండలంలోని జానపాడులో వైఎస్సార్ విగ్రహం వద్ద నేతలు కేక్ కట్ చేసి పులిహోర పంపిణీ చేశారు. జూలకల్లులోని వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కరాలపాడు బొడ్డురాయి సెంటర్‌లో వైఎస్సార్ సీపీ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మూడు క్వింటాళ్ల పులిహోరను పంపిణీచేశారు. తుమ్మలచెరువులో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. పందిటివారిపాలెంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోనంకి, పెద అగ్రహారం, చిన్న అగ్రహారం, చెన్నాయిపాలెం, వీరాపురం, బ్రాహ్మణపల్లి, కామేపల్లి, గుత్తికొండ గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.

ప్రజా సంక్షేమం కృషి చేసిన మహనీయుడు

మాచవరం: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పులిహోర, స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.

వైఎస్సార్ ఆశయాలు సాధిద్దాం



కట్ చేస్తున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

దాచేపల్లి : అపర భగీరథుడు..పేదల పాలిట పెన్నిధి అయిన మహానేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ఆశయాలు సాధించేందుకు పనిచేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. మండలంలోని గామాలపాడులో వైఎస్సార్ 74వ జయంతి వేడుకల్ని శనివారం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాంకు ఎమ్మెల్సీ జంగా పూలదండలు వేసి నివాళ్లర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పరిపాలన స్వర్ణయుగమని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగా సురేష్, మాజీ ఎంపీపీలు అంబటి శేషగిరిరావు, భూషణం చెన్నయ్య, కౌన్సిలర్ షేక్ షరీఫ్, ఉప సర్పంచ్ హుస్సేన్, ఎంపీటీసీ సభ్యుడు షేక్ ఆదాంసాహెబ్, నాయకులు మందపాటి కృష్ణారెడ్డి, జంగా సైదులు, చాప శేషయ్య, నల్లబోతుల వెంకటేశ్వర్లు, పత్రా మాణిక్యరావు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో వైఎస్సార్ చిరస్మరణీయుడు



గురజాల పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

గురజాల : పేదల గుండెల్లో చిరస్మరణీయుడుగా దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు అన్నారు.స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె. అన్నారావు, నగర పంచాయతి పరిధిలోని జంగమహేశ్వరపురంలో యెనుముల మురళీధర్‌రెడ్డి, పులిపాడులో సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ),ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ, చర్లగుడిపాడులో వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, కావూరి అంజిబాబు, మాడుగులలో మాచర్ల బాబు, జీపీసీ కాలనీలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ కర్రా ప్రగతి కోటేశ్వరరావు, దాచేపల్లి–గురజాల మార్కెట్ యార్డు చైర్మన్ కె అంద్రెయ్య, మేకల శేషిరెడ్డి ఆధ్వర్యంలో, నాంది వాటర్ ఫౌండేషన్ వద్ద ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ నాగులుమీరా, వైస్ చైర్మన్ షేక్ బడేజాని ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అంబాపురంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆరికట్ల శ్రీనివాసరెడ్డి, పాశం హనిమిరెడ్డి, వేలమూరి సైదారెడ్డి ఆధ్వర్యంలో, పల్లెగుంతలో సర్పంచ్ వంకాయలపాటి మల్లయ్య, ధీకొండ నరేష్, షేక్ నాసర్‌సైదా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాల్లో నగర పంచాయతి వైస్ చైర్‌పర్సన్ మన్నెం కన్యాకుమారి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బి. ఇష్టకామిరెడ్డి, మాజీ ఎంపీపీ వి. అమరారెడ్డి, పోలు వెంకటరెడ్డి, విప్ కె. అనిల్‌కుమార్, నక్కా రామచంద్రారెడ్డి, టి. కోటిరెడ్డి, వై. సైదారెడ్డి, కర్రా గిరిబాబు, చలవాది నారాయణ, కొండా రామారావు, పల్లె కోటిరెడ్డి, షేక్ పీర్ అహ్మద్, తిరపతయ్య, ఎస్. శివనాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.